VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 25-07-2023 సంపుటి : 04 సంచిక : 283 పేజీలు : 8 వెల : రూ 3-00

# అమరావతి మన అందరిది





**ఇక నుంచి సామాజిక అమరావతి**
**చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు ఇది**
**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు**
**కృష్ణాయపాలెంలో పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్**



అమరావతి,జూలై24(: చరిత్రలోనే ఈ రోజు ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు.. ఇక నుంచి సామాజిక అమరావతి.. మన అందరిది అంటూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. సీఆర్డీఏ పరిధిలోని కృష్ణాయపాలెం లేఅవుట్‌లో పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.. ఆ తర్వాత పేదల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, మోడల్ హౌస్‌ను పరిశీలించారు.. ఇక, వెంకటపాలెంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తే రాజధాని అభివృద్ధి చెందదని కొందరు వాదించారు.. పేరుకు ఇది రాజధాని.. అలాంటిది పేదలు ఇక్కడ ఉండకూడదా? అని ప్రశ్నించారు. అందుకే.. ఇప్పుడు పేదలకు అండగా మార్పు మొదలైంది. అమరావతిని సామాజిక అమరావతిగా మారుస్తున్నాం.. ఈ రోజు దానికి పునాది రాయి వేస్తున్నా.. ఇక నుంచి అమరావతి మన అందరిది అంటూ వ్యాఖ్యానించారు. నాలుగేళ్లుగా ఎంతో మంచి చేశామని తెలిపారు సీఎం జగన్.. గత ప్రభుత్వం చేయని మంచిని నాలుగేళ్లుగా చేసిచూపించామన్న ఆయన.. మంచి చేస్తున్న మన ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు.. అక్క చెల్లెమ్మల సాధికారతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చాం..అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నాం..అక్క చెల్లెమ్మలకు ఇస్తున్న ఇంటి విలువ రూ. 7.5 లక్షల వరకు ఉంటుందన్నారు.. పేదలకు అండగా మార్పు మొదలైంది.. సామాజిక అమరావతిగా మార్పుకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. ఈ సంక్షేమ పథకాలు గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేకపోయింది? అని నిలదీశారు సీఎం జగన్.. మంచి చేసే కార్యక్రమాన్ని అడ్డుతగలడమే వీరి లక్ష్యం అంటూ మండిపడ్డారు. నా అక్క చెల్లెమ్మలకు 30 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం.. కోర్టు కేసులతో దీనినీ అడ్డుకునేందుకు ప్రయత్నించారని విరుచుకుపడ్డారు. పెత్తందారులపై పేదవాడు సాధించిన విజయం ఇది.. చరిత్ర ఉన్నంతవరకు ఇవాళ మరిచిపోలేని రోజుగా అభివర్ణించారు. ఇంతకుముందే ఇంటి పట్టాలు అందించి.. ఇప్పుడు ఇళ్ల నిర్మాణానికి పునాదు వేస్తున్నాం అని తెలిపారు సీఎం జగన్.. చరిత్ర ఉన్నంతవరకూ ఇవాళ మరిచిపోలేని రోజుగా పేర్కొన్న ఆయన.. మన పేదల ప్రభుత్వానికి పెత్తందారుల కూటమికి యుద్ధం జరుగుతోంది.. పేదవాడికి ఏ మంచి పని జరిగినా అడ్డుకోవడమే వీరి పని అని మండిపడ్డారు. పేదల పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదవకూడదా? పెత్తందారుల పిల్లలే ఇంగ్లీష్ మీడియంలో చదవాలా? అంటూ నిలదీశారు. పేదల శత్రువులపై పేదలు సాధించిన విజయం ఇది.. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలందరికీ ఈరోజు మరిచిపోలేని రోజుగా పేర్కొన్నారు. ఎన్నో అవరోధాలను అధిగమించి ఇళ్లు నిర్మిస్తున్నాం.. ఇళ్లు కట్టిస్తానంటూ గతంలో చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. పేదవాడికి ఇల్లు రాకూడదని అడ్డుకునేందుకు యత్నించారు.. పేదలకు ఇల్లు రాకూడదనేదే వీరందరి కుట్ర అని.. దీని కోసం సుప్రీంకోర్టుకు వెళ్లి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలోనే చూశాం.. మరెక్కడా ఉండదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం వైఎస్ జగన్. ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా.. ఇళ్లు కట్టించి ఇవ్వకుండా అడ్డుతగిలిన ప్రబుద్ధులు ఉన్నారు. ఒక చంద్రబాబు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, ఒక దత్తపుత్రుడు.. వీళ్లకు తోడు చంద్రబాబు పుట్టించిన ఊరు–పేరు లేని సంఘాలు. వీళ్లంతా పేదవాడికి ఇల్లు రాకూడదని ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలోనే చూశాం. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయ పార్టీలను ఎక్కడా చూడలేదు అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కృష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి.. పట్టాలు అందించి.. మోడల్ హౌజ్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారాయన. అనంతరం వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తే రాజధాని అభివృద్ధి చెందదని కొందరు వాదించారు. పేరుకు ఇది రాజధాని.. అలాంటిది పేదలు ఇక్కడ ఉండకూడదా?. అందుకే.. ఇప్పుడు పేదలకు అండగా మార్పు మొదలైంది. అమరావతిని సామాజిక అమరావతిగా ఇవాళ పునాది రాయి వేస్తున్నా. ఇక నుంచి అమరావతి మన అందరిది. ఎన్నో అవరోధాలను అధిగమించి ఇళ్లు నిర్మిస్తున్నాం. పేదల విజయంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. మహిళా సాధికారకతకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాం. అక్కచెల్లెమ్మల పేరిటే ఇళ్ల స్థలాలు ఇచ్చాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 2.70 లక్షలు ఖర్చు చేస్తున్నాం. 793 ఇళ్ల నిర్మాణం కోసం రూ. 1,370 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నాం. నాలుగేళ్లుగా ఎంతో మంచి చేశాం. గత ప్రభుత్వం చేయని మంచి చేశాం. మంచి చేస్తున్న మన ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలి అని ఆయన ప్రజలను కోరారు. సీఆర్‌డీఏ పరిధిలో పేదల ఇళ్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కృష్ణాయపాలెంలో పేదల ఇళ్ల నిర్మాణాలకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. రూ. 1,829. 57 కోట్ల వ్యయంతో.. 50 వేల మందికి పైగా పేదలకు స్థిర నివాసాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం 1,402.58 ఎకరాల్లో.. 50, 793 మంది పేదలకు ఉచితంగా ఇళ్ల పంపిణీ చేయనుంది జగనన్న ప్రభుత్వం.

# పోలవరం ఎప్పటికి పూర్తయ్యేనో..?

**టిడిపిపై నెపం మోపుతూ కాలయాపన**
**మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి**



నెల్లూరు,జూలై24 : నదీ జలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేక పోతున్నారని అన్నారు. నాలుగేళ్లయినా పూర్తిచేయలేక టిడిపి మీద నెపం మోపుతున్నారని మండిపడ్డారు. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నష్టం గురించి తెలిసినా జగన్ మొక్కుబడిగా లేఖలు రాస్తూ కాలక్షేపం చేస్తున్నారు. కేసులకు భయపడి రాష్ట్ర హక్కులను ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. రాజధాని వ్యవహారం ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటూ కాలయాపన చేసి న్యాయస్థానాల్లో మొట్టి కాయలు తిన్నారని అన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో నిధులు, అధికారాలు ఉన్న పదవులను బలహీన వర్గాలు, మహిళలకు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం సామాజిక అన్యాయం చేసిందని విమర్శించారు. ఉద్యోగులను, పెన్షనర్లను ఇబ్బంది పెడుతోందని, దీనిపై ఉద్యోగులకు అండగా ఉద్యమించాలని నిర్ణయించామన్నారు. ఇదిలావుంటే జగన్ అధికారంలోకి వచ్చాక సొంతవారి కంపెనీలతో క్విడ్ ప్రో కో వ్యవహారాలు నడిపారు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కుల, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపిచ్చారు. పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండదని.. అన్ని సామాజికవర్గాల వారి సంక్షేమమే టీడీపీ ధ్యేయమని స్పష్టం చేశారు.

# కాలభైరవునికి బోనాలు

ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 24 విభారె న్యూస్ :- మండలంలోని చిన్న కందుకూరు సమీపంలో ఉన్న కాలభైరవ క్షేత్రంలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి కి సోమవారం బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు పెద్ద



సంఖ్యలో కాలభైరవునికి బోనాలు సమర్పించారు. 14 సంవత్సరాలకు ఒకసారి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని కాలభైరవ స్వామి అర్చకులు శేఖరయ్య, శివరామయ్య, ఈశ్వరయ్యలు తెలిపారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులు ప్రజలు పాడిపంటలతో తులతూగాలని కోరుతూ మహిళలు భక్తిశ్రద్ధలతో కాలభైరవునికి బోనాలు సమర్పించడం జరిగిందని వారు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, పెన్నుల పంపిణీ

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 24 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఎలక్ట్రికల్ డి ఈ ఈ రవికాంత్ చౌదరి సోమవారం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. డి ఈ ఈ రవికాంత్ చౌదరి నంద్యాల నుండి ఆళ్లగడ్డకు రెండు రోజుల క్రితమే బదిలీపై వచ్చారు. ఆయన శ్రీ నృసింహ సేవా వాహిని కర్నూలు జిల్లా అధ్యక్షులుగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ కంబగిరి, ఏ పి సి పి డి సి ఎల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మణిపూర్ హింసాకాండపై పార్లమెంట్‌లో వాగ్వాదం



**ఆప్ ఎంపీపై రాజ్యసభ ఛైర్మన్ ఆగ్రహం**
**హౌస్‌లోని వెల్‌లోకి దూకి నినాదాలు**
**సభ నుంచి సస్పెండ్ చేసిన రాజ్యసభ ఛైర్మన్**

న్యూఢిల్లీ,జూలై24(ఆర్‌ఎన్‌ఎ): మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై పార్లమెంట్‌లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్‌ను వర్షాకాల సమావేశాల మిగిలిన కాలానికి రాజ్యసభ నుంచి సస్పెండ్ చేశారు. హౌస్‌లోని వెల్‌లోకి దూకి నినాదాలు చేశారనే ఆరోపణతో రాజ్యసభ ఛైర్మన్ హెచ్చరించినప్పటికీ వెనక్కి వెళ్లేందుకు నిరాకరించినందుకు సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేశారు. సభలో అనుచిత ప్రవర్తన కారణంగా ఆప్ ఎంపీని వర్షాకాల సమావేశాల మొత్తానికి సస్పెండ్ చేస్తున్నట్లు ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ ప్రకటించారు. ఈ ఉదయం 11 గంటలకు రాజ్యసభ సమావేశం కాగానే ప్రతిపక్ష సభ్యులు మణిపుర్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే సభ వాయిదా పడింది. అనంతరం 12 గంటలకు రాజ్యసభ తిరిగి ప్రారంభమవ్వగా.. పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. మణిపుర్ అంశంపై ప్రధాని మోదీ సభకు వచ్చి ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు నినాదాలు చేశాయి. ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అనుమతించారు. జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్ తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నప్పుడు, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సభ వెల్‌లోకి దూకి నినాదాలు చేయడం ప్రారంభించారని ఆరోపించారు. విపక్ష ఎంపీలు రూల్ 267 కింద చర్చజరపాలనిడిమాండ్ చేస్తున్నప్పుడు ప్రశ్నోత్తరాల సమయం కొనసాగడానికి అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సంజయ్ సింగ్ నిరసన వ్యక్తం చేశారు. వెనక్కి వెళ్లాల్సిందిగా ఛైర్మన్ ఆయనను హెచ్చరించారు. కానీ ఆయన నినాదాలు చేస్తూనే ఉన్నారు. రాజ్యసభలో సభా నాయకుడు పీయూష్ గోయల్ లేచి, ఇది రాజ్యసభ క్రమశిక్షణ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఛైర్మన్‌ను కోరారు. ఛైర్మన్ ఎంపీ సంజయ్ సింగ్ సస్పెన్షన్‌ను ప్రకటించారు.

# పవన్ కల్యాణ్ పిచ్చికుక్క

**పెళ్లాలనే కాదు.. పార్టీలను కూడా మారుస్తాడు..!**
**మంత్రి జోగి రమేష్ సంచలన వ్యాఖ్యలు**



అమరావతి,జూలై24: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పెళ్లాలనే కాదు.. పార్టీలను కూడా మారుస్తాడు అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు మంత్రి జోగి రమేష్. వెంకటపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ చరిత్రను తిరగ రాస్తున్నారు.. అమరావతిలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉండాలంటే చంద్రబాబు సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని అన్నాడు.. కానీ, రాజధానిలో జగన్ 50 వేల మందికి ఇళ్లు కట్టిస్తున్నారు.. పెత్తందార్ల పక్కన పేదలు ఉండకూడదని కోర్టుకు వెళ్లిన వ్యక్తి చంద్రబాబు అంటూ మండిపడ్డారు. కుక్కలకు కూడా సీజన్ ఉంటుంది.. చిత్తకార్తి సమయంలో కుక్కలు కూడా రోడ్డు మీదకు వచ్చి మొరుగుతాయి.. ఇటువంటి చిత్తకార్తి కుక్కలు ఎన్నికల సీజన్ లో రోడ్డు మీదకు వస్తున్నాయి అంటూ మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ పై ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు మంత్రి జోగి రమేష్. చంద్రబాబు ముసలి నక్క , పవన్ కల్యాణ్ పిచ్చికుక్క, పవన్ కల్యాణ్ పెళ్లాలనే కాదు పార్టీలను కూడా మారుస్తాడు అంటూ ఫైర్ అయ్యారు.

# వైకాపా పాలనలో వృక్షాలూ విలపిస్తున్నాయ్: పవన్ ట్వీట్

అమరావతి: సీఎం జగన్ పర్యటనల సందర్భంగా చెట్లు నరికే ప్రక్రియపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శలు చేశారు. వైకాపా పాలనలో వృక్షాలు విలపిస్తున్నాయంటూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో చెట్లు నరికిన ఫొటోలను ఆయన తన ట్విటర్‌లో పోస్ట్ చేశారు. విచక్షణారహితంగా చెట్లు నరకవద్దని సంబంధిత అధికారులకు సీఎస్ చెప్పాలన్నారు. కోనసీమలో



కొబ్బరి చెట్టును ఇంటికి పెద్ద కొడుకుగా భావిస్తారని.. అటువంటి కొబ్బరి చెట్లను సైతం నిలువునా నరికేశారని పవన్ ఆక్షేపించారు. తమిళనాట చెట్టును కుటుంబ సభ్యునిగా చూసుకుంటారన్నారు. ఈ రాష్ట్రంలో ఆస్తులు కూడబెట్టుకొనే వాళ్లు ఈ విషయం కూడా తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జంధ్యాల పాపయ్యశాస్త్రి 'పుష్ప విలాపం' పద్యాలను పవన్ ప్రస్తావించారు.

# సంపాదకీయం

మంగళవారం 25-07-2023

## తటస్థ పార్టీలకు సవాళ్లు

కొద్ది రోజులుగా దేశంలో రాజకీయాలు రెండు ధృవాలుగా మారిపోయాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ను వ్యతిరేకించే పార్టీలన్నీ కొత్తగా "ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరుతో ఒక్క చోటకు చేరాయి. ఈ కూటమికి పోటీగా బీజేపీ కూడా మూలనపడేసిన 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ బూజు దులిపి బలప్రదర్శన చేసింది. ఐఎన్డీఐఏ కూటమిలో కాంగ్రెస్ సహా 26 పార్టీలు కనిపించగా, ఎన్డీయేలో బీజేపీ సహా 38 పార్టీలు చేతులుకలిపాయి. దేశంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ అయితే అటు, లేదంటే ఇటు అన్న చందంగా జట్టుకట్టాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల సరళి కూడా దాదాపు అలాగే ఉండేలా కనిపిస్తోంది. బీజేపీకి అనుకూలంగా ఉంటే అటు ఓటు పడుతుంది.. లేదంటే ఐఎన్డీఐఏ కూటమికి ఓటు పడుతుంది అన్నట్టుగా పరిస్థితి మారింది. బైపోలార్ పాలిటిక్స్ మాదిరిగా మారిన ఈ పరిస్థితుల్లోనూ ఏ కూటమిలోనూ లేకుండా సొంతంగా తమ ఉనికి చాటుకుంటున్న తటస్థ రాజకీయ పార్టీలు కొన్ని ఉన్నాయి. అవేమీ చిన్నా, చితకా పార్టీలు కూడా కాదు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉండడమే కాదు, పార్లమెంటులో మొత్తం 91 మంది ఎంపీల సంఖ్యాబలంతో ఏ కూటమిలోనూ లేని 11 రాజకీయ పార్టీలున్నాయి. అంటే దేశంలో ఇండియా, ఎన్డీయే మాత్రమే కాదు, వీటితో సంబంధం లేని తృతీయ శక్తి కూడా ఉందని స్పష్టమవుతోంది. మరి ఆ థర్డ్ ఫోర్స్.. కూటమిగా జట్టు కడతాయా లేక సొంత బలంతో ఎక్కడికక్కడ తమ అస్తిత్వాన్ని, బలాన్ని చాటుకుంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది.రెండు ప్రధాన జాతీయ పార్టీల నేతృత్వంలో ఏర్పడ్డ రెండు ప్రధాన కూటములు దేశంలో పరస్పర రాజకీయ యుద్ధ వాతావరణానికి తెరలేపాయి. దేశ ప్రజలకు ఎలాంటి గందరగోళం లేకుండా రెండింటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశాన్ని ముందు పెట్టాయి. మోదీ పాలన నచ్చితే ఎన్డీయే కూటమికి, లేదంటే ఐఎన్డీఐఏ కూటమికి ఓటేసే పరిస్థితిని కల్పించాయి. ఇలాంటప్పుడు ఈ రెండూ కాదు, మూడో ప్రత్యామ్నాయం కూడా ఉందని చెప్పాలంటే ఆ పార్టీలు జాతీయస్థాయిలో బలమైన కూటమిగానైనా జట్టు కట్టి ఉండాలి. ఎన్డీఏ, ఐఎన్డీఐఏలకు ధీటుగా తమ బలాన్ని ప్రదర్శించాలి. కానీ ఈ రెండు కూటములకు సమ దూరం పాటిస్తూ తమ సొంత బలాన్ని చాటుకోవాలని చూస్తున్న ఆ రాజకీయ పార్టీలు ఒక కూటమిగా మాత్రం లేవు. ఎవరికి వారు తమ తమ రాష్ట్రాల్లో తమ పట్టు నిలుపుకుంటే చాలు అన్నట్టుగా ఉన్నాయి. దేశంలోని పార్టీలన్నీ రెండు జట్లుగా విడిపోయిన తరుణంలో ఒంటరిగా ఈ రెండు కూటములను ఎదుర్కోవడం అంత సులభమేమీ కాదు. అసెంబ్లీ ఎన్నికల వరకు తమ పట్టు నిలుపుకోగలిగినా.. లోక్‌సభ ఎన్నికల వరకు వచ్చేసరికి ఈ తృతీయ తటస్థ రాజకీయ పార్టీలకు సవాళు తప్పవని అర్థమవుతోంది. నిజానికి ఈ తరహా సవాళ్లను 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒడిశాలోని బిజూ జనతా దళ్ అధినేత ఒడిశాలో ఎదుర్కొన్నారు. ఏకకాలంలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు అసెంబ్లీలో బీజేడీకి అనుకూలంగా ఓటేసి, పార్లమెంట్ విషయంలో కొంత బీజేపీ వైపు మొగ్గు చూపిన పరిస్థితి కనిపించింది. నేటి భారత రాజకీయాల్లో అపర చాణక్యుడి మాదిరిగా వ్యూహాలు రచించడంతో దిట్టగా పేరు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కూడా ఇలాంటి పరిస్థితిని ముందే ఊహించినట్టున్నారు. అందుకే ఏకకాలంలో జరగాల్సిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను విడదీసి, ముందే ప్రభుత్వాన్ని రద్దు చేసుకుని మరీ అసెంబ్లీ ఎన్నికలను విడిగా ఎదుర్కొన్నారు. ఆ ఎన్నికల్లో సునాయాసంగా ఘన విజయం సాధించిప్పటికీ, కొద్ది నెలల వ్యవధిలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం జాతీయ పార్టీలతో ప్రతిఘటన ఎదుర్కోక తప్పలేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఏకకాలంలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఆధిపత్యాన్ని ప్రదర్శించగలిగింది.ఈసారి మాత్రం దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో మోడీకి అనుకూలం లేదంటే వ్యతిరేకం అన్న తరహా పోరుకే ఆస్కారం ఎక్కువగా ఉంది. మోడీకి అనుకూలం, వ్యతిరేకం అన్న పేరుతో ఏకమైన పార్టీలు ఓట్లను సమీకరించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ఇప్పటి నుంచే మొదలుపెట్టాయి. ఈ పరిస్థితుల్లో ఈ రెండు కూటముల్లో లేని వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం , భారత రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్ పార్టీ , బిజూ జనతా దళ్, జనతా దళ్ (సెక్యులర్), శిరోమణి అకాలీదళ్, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ వంటి పార్టీలు లోక్‌సభ ఎన్నికల్లో తమ పట్టు నిలబెట్టుకోడానికి గట్టిగా శ్రమించాల్సి ఉంటుంది. ఎందుకంటే 2024లో జరగబోయే హై-టెన్షన్ ముఖాముఖి పోరులో ఈ పార్టీల తటస్థ వైఖరే ప్రతికూలంగా మారవచ్చు.ఆంధ్రప్రదేశ్(వైఎస్సార్సీపీ), తెలంగాణ(బీఆర్ఎస్), ఒడిశా(బీజేడీ) రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకు లోక్‌సభలో మొత్తం 63 మంది ఎంపీలు ఉన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాల ఐక్య కూటమి ఐఎన్డీఐఏ నుంచి ఆహ్వానం లభించలేదు. ప్రతిపక్ష కూటమిలో ప్రధాన పార్టీగా ఉన్న కాంగ్రెస్ అంటే వ్యతిరేకతే ఈ మూడు పార్టీల్లో కామన్‌గా కనిపించే లక్షణం. కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలైనందున ఈ పార్టీలకు కూటమి నుంచి ఆహ్వానం అందలేదు. ప్రతిపక్ష కూటమిలో చేరకపోవడానికి అదొక్కటే కారణం కాదు.రెండున్నర దశాబ్దాలుగా ఒడిశా ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న నవీన్ పట్నాయక్, ఒడిశా రాజకీయాలపై గట్టి పట్టును కొనసాగిస్తూనే కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. 2019లో రాజ్యసభలో అశ్విని వైష్ణవ్‌కు మద్దతు ఇవ్వడం ద్వారా బీజేపీతో ఉన్న బలమైన బంధాన్ని ఆయన బహిరంగంగా ప్రదర్శించారు. అయితే రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా బలపడితే అదుపు చేయడం కష్టం అన్న సంగతి ఆయనకు తెలుసు. అదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఏమాత్రం సందు దొరకకుండా చేయాలన్న ప్రయత్నం కూడా చేస్తున్నారు. కాంగ్రెస్ బలపడితే మైనారిటీలు ఆ పార్టీ వెంట ఉంటారు. అది బీజేడీకి నష్టం కలిగిస్తుంది. అందుకే కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయాలను నవీన్ పట్నాయక్ కొనసాగిస్తున్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ పరిస్థితి కూడా దాదాపు అలాగే ఉంది.

## భార్య, మేనల్లుడిని గన్నుతో కాల్చి.. ఆపై ఆత్మహత్య చేసుకున్న పోలీసు అధికారి



మహారాష్ట్ర పూణె లో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ పోలీసు అధికారి తన భార్య, మేనల్లుడిని తుపాకీతో కాల్చి చంపాడు. అనంతరం తానూ ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయాడు. బానర్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమరావతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న భరత్ గైక్వాడ్ (57) .. బానర్ ప్రాంతంలో కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న గైక్వాడ్.. తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో తన తుపాకీతో భార్య మోని గైక్వాడ్ (44) ను కాల్చి చంపాడు.కాల్పుల శబ్దం రావడంతో పక్క గదిలో నిద్రిస్తున్న గైక్వాడ్ కుమారుడు, మేనల్లుడు పరుగున అక్కడికి వచ్చారు. తలుపు తెరిచిన మేనల్లుడు దీపక్ (35) పై గైక్వాడ్ గన్నుతో కాల్చాడు. దీంతో అతడి ఛాతీపై బుల్లెట్ తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం గైక్వాడ్ కూడా ఆత్మహత్య చేసుకుని మరణించాడు. 'సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఏసీపీ మొదట తన భార్య తలపై కాల్పులు జరిపాడు. తుపాకీ కాల్పుల శబ్దం విన్న అతడి కుమారుడు, మేనల్లుడు పరుగున వచ్చి తలుపు తెరిచారు. దీంతో మేనల్లుడుపై గన్నుతో ఛాతీపై కాల్చాడు. ఆ తర్వాత గైక్వాడ్ తన తలపై కాల్చుకున్నాడు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు' అని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. అయితే, వీరి మరణానికి గల కారణాలు తెలియరాలేదని.. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## కుప్పకూలిన స్కూల్ జిమ్ పైకప్పు.. 10 మంది మృతి



బీజింగ్: చైనాలోని హీలాంగ్‌జియాంగ్ ప్రావిన్స్‌లో ఘోర ప్రమాదం జరిగింది. క్వికిహార్‌లోని ఓ మిడిల్ స్కూల్‌లో జిమ్ పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది దీంతో పది మంది మరణించారు. శిథిలాల కింద మరొకరు చిక్కుకుపోయారు. ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఈ ఘటన చోటుచేసుకున్నదని అధికారులు వెల్లడించారు. సోమవారం ఉదయం 5:30 గంటల వరకు శిథిలాల నుంచి 14 మందిని బయటకు తీశామన్నారు. నలుగురి మృతదేహాలను వెలికితీశారు. క్షతగాత్రులకు చికిత్స చేస్తుండగా ఆరుగురు మరణించారు.39 ఫైర్ ట్రక్కులు, 160 మంది ఫైర్‌ఫైటర్లు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారని వెల్లడించారు. జిమ్ నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు భారీవర్షాల వల్ల జిమ్ పైకప్పు కూలిందని చెప్పారు.

## ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్‌ను మించిన నాయకుడు లేరు: జీవన్‌రెడ్డి



హైదరాబాద్: ప్రజలను మోసం చేయడంలో సీఎం కేసీఆర్‌ను మించిన నాయకుడు లేరని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్..ఇప్పుడు వారికి కొనేందుకు భూమి దొరకడం లేదంటున్నారని మండిపడ్డారు. దళిత బంధు పథకం కేవలం హుజూరాబాద్ ఉప ఎన్నికకే పరిమితం అయిందన్నారు. ఈ మేరకు సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడారు."రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 1500 మందికి దళితబంధు ఇస్తామని చెప్పారు. కానీ 2022-23 ఆర్థిక సంవత్సరం దాటినా ఇప్పటివరకు దళితబంధు ఇవ్వలేదు. దళితబంధుకు బడ్జెట్‌లో రూ. 17,700 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం చెప్పింది. కానీ, అమలు చేయలేదు. రాష్ట్రంలో ఏ ఒక్క బీసీకి ఆర్థికంగా సహాయం చేయని ఏకైక ప్రభుత్వం కేసీఆర్ సర్కార్. బీసీల్లో కొన్ని సామాజిక వర్గాలకు మాత్రమే ఆర్థిక సహాయం అని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు ఎంత మంది బీసీలకు ఆర్థిక సాయం అందించారో ప్రభుత్వం చెప్పాలి. మైనారిటీ బంధు ఇస్తున్నామని ప్రభుత్వం జీవో జారీ చేసింది. గడిచిన ఐదేళ్లలో మైనారిటీ యాక్షన్ ప్లాన్ ఏమైంది? మైనారిటీలకు గతంలో రూ. 80 వేలు ఇస్తామని జీవో ఇచ్చారు... ఇప్పుడు లక్ష రూపాయలు ఇస్తామని మరో జీవో ఇచ్చారు.తెలంగాణ వస్తే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించాం. తెలం గాణ కోసం కేసీఆర్ ఒక్కరే త్యాగం చేశారా? నిరుద్యోగులు, యువత పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చింది. మైనారిటీలను కేసీఆర్ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. భాజపా అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. ముస్లిం రిజర్వేషన్లు మతపరమైనవి కావనేది గుర్తించాలి. ముస్లిం మైనారిటీల్లో సామాజికంగా వెనుకబడ్డ వారికి మాత్రమే రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. కేంద్రంలో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచుతాం" అని జీవన్ రెడ్డి వెల్లడించారు.

## జీఎంఆర్‌కు యూపీ నుంచి ₹7,593 కోట్ల స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్

దిల్లీ: జీఎంఆర్ గ్రూప్‌నకు ఉత్తర్‌ప్రదేశ్ నుంచి కీలక స్మార్ట్‌మీటర్ల ప్రాజెక్ట్ దక్కింది. జీఎంఆర్ పవర్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ అనుబంధ సంస్థ జీఎంఆర్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ రూ.7,593 కోట్ల విలువైన ఈ స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్‌ను దక్కించుకుంది.కేంద్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం కింద ఈ ప్రాజెక్ట్ లభించింది. ఇందులో భాగంగా మొత్తం 75.69 లక్షల ప్రీపెయిడ్ మీటర్లను జీఎంఆర్ గ్రూప్ అమర్చాల్సి ఉంటుంది.యూపీలోని దక్షిణాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ ఇమిటెడ్, పూర్వాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ డిస్కమ్‌ల పరిధిలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు జీఎంఆర్‌కు కాంట్రాక్టు దక్కింది. డీఎఫ్‌ఓటీ (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) ప్రాతిపాదికన ఈ ప్రాజెక్ట్ కింద వినియోగదారుల ఇళ్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను అమర్చడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యతలు జీఎంఆర్ చూడాల్సి ఉంటుంది. ఈ రెండు డిస్కమ్‌ల పరిధిలో 22 జిల్లాలు ఉన్నాయి. అందులో వారణాశి, ప్రయాగ్‌రాజ్, ఆగ్రా, మథుర, అలీగఢ్ వంటి కీలక ప్రదేశాలు ఉన్నాయి.

## అసెంబ్లీలోకి వెళ్లనివ్వకుండా బహిష్కృత మంత్రిని అడ్డుకున్నారు..




జైపూర్: రాజస్థాన్‌కు చెందిన మంత్రి రాజేంద్ర సింగ్ గుదాను ఇటీవల మంత్రివర్గం నుంచి తొలగించిన విషయం తెలిసిందే. సీఎం అశోక్ గెహ్లాట్ అవినీతికి చెందిన చిట్టా తన వద్ద ఉందని, ఆయన బండారాన్ని బయటపెట్టనున్నట్లు మాజీ మంత్రి రాజేంద్ర తెలిపారు. ఇవాళ అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తే కాంగ్రెస్ నేతలు తనను అడ్డుకున్నట్లు చెప్పాంటట ఔవలిరు. తన వద్ద ఉన్న రెడ్ కలర్ డైరీలో గెహ్లాట్ అవినీతి చిట్టా ఉన్నట్లు రాజేంద్ర సింగ్ పేర్కొన్నారు. అసెంబ్లీ చైర్మెన్‌కు తన వద్ద ఉన్న రెడ్ డైరీని ఇవ్వడానికి వెళ్తుంటే కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారన్నారు.సుమారు 50 మంది నేతలు తనను అటాక్ చేసినట్లు చెప్పారు. అసెంబ్లీ నుంచి తననకు బయటకు గెంటివేసినట్లు ఏడుస్తూ తెలిపారు. తన వద్ద ఉన్న డైరీ గురించి అసెంబ్లీ చైర్మెన్ ముందు మాట్లాడకుండా చేశారన్నారు. తాను బీజేపీ నేతలతో కలిసి ఉండడం వల్లే .. వాళ్లు ఇలా చేశారన్నారు. దీంట్లో తన తప్పు ఏమి ఉందని రాజేంద్ర సింగ్ ప్రశ్నించారు. సీఎం గెహ్లాట్ సన్నిహితుడు ధర్మేంద్ర సింగ్ రాథోడ్ ఇంట్లో ఐటీ దాడులు జరిగిన సమయంలో తనకు రెడ్ డైరీ దొరికినట్లు రాజేంద్ర వెల్లడించారు.

## కేటీఆర్ బర్త్‌డే..నిరుపేద మహిళకు ఇంటిని గిఫ్ట్‌గా ఇచ్చిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి : సేవాతత్పరతకు నిలువెత్తు నిదర్శనం.. యువత భవిష్యత్తుకు 'తారక'మంత్రం.. నేటి రాజకీయాల్లో పర్ఫెక్ట్ లీడ కేటీఆర్ జన్మదిన వేడుకలు నేడు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దేశ, విదేశాల్లో ఘనంగా జరపుకుంటున్నారు. అయితే ప్రముఖులు, ముఖ్య నాయకుల జన్మదిన వేడుకలంటే సహజంగా అట్టహాసంగా జరుపుకొంటారు.కానీ, మంత్రి కేటీఆర్ మాత్రం అందుకు విభిన్నం. ప్రచార ఆర్భాటాలకయ్యే ఖర్చులు అభాగ్యులు, అసహాయులు, నిరుపేదల అభ్యున్నతి కోసం వెచ్చించాలని కార్యకర్తలకు తరుచూ చెప్తుంటారు. ఒకసారి తన బర్త్‌డేకి మొక్కలను నాటాలని, మరోసారి 'గిఫ్ట్ ఏ స్మైల్'కు పిలుపునిస్తారు. కేటీఆర్ పిలుపు మేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మానవీయంగా స్పందించారు.మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా ఓ నిరుపేదరాలికి ఇళ్లు కట్టి గిఫ్ట్ గా అందించారు. సోమవారం అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో నూతన ఇల్లును పేద ఒంటరి మహిళ గాదెం రాజమ్మకు అందించడంతో పలువురు ఎమ్మెల్యే పనితీరుపై ప్రశంసలు కురిపించారు.

## ఘోర పడవ ప్రమాదం..

### 15 మంది మృతి..
### 19 మంది గల్లంతు

ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం చోటు చేసుకుంది. సులవేసి ద్వీపం లోని సముద్రంలో పడవ మునిగి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 19 మంది గల్లంతయ్యారు.ఆగ్నేయ సువలేసి ప్రావిన్స్ రాజధాని కేందారీకి దక్షిణంగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న మునా ద్వీపం లోని ఒక బే గుండా ఈ నౌక ప్రయాణికుల్ని తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో పడవలో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో ఆరుగురు ప్రాణాలతో బటయడినట్లు ఏజెన్సీ ఓ ప్రకటనలో తెలిపింది. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం సంభవించినట్లు పేర్కొంది. అయితే, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదం నుంచి బయటపడిన వారు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు.



## శివలింగంపై సైంటిఫిక్ సర్వే

లక్నో, జూలై 24, (న్యూస్ పల్స్)వారణాసిలోని ప్రఖ్యాత జ్ఞానవాపి మసీదు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మసీదులో సైంటిఫిక్ సర్వే చేయించాలన్న హిందూ సంఘాల తరఫు న్యాయవాదుల పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న వారణాసి కోర్టు అందుకు తగినట్లుగా ఆదేశాలు జారీ చేసింది. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు మసీదు ప్రాంగణానికి చేరుకున్నారు. సైంటిఫిక్ ఎవిడెన్స్ సేకరించే పనులను మొదలుపెట్టారు. కాశీలో విశ్వనాథుడి ఆలయాన్ని ఆనుకుని ఉండే ఈ మసీదు హిందూ దేవాలయమని హిందువులు, కాదు ఇది మసీదు మహమ్మదీయుల మధ్య మొదలైన వివాదం ప్రస్తుతం కోర్టులో ఉంది.

# వివేకా కేసులో ఇంకా ఏముంది

## సీబీఐ వెబ్ సైట్ స్టోరీపై ట్విస్ట్

విజయవాడ, జూలై 24, ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన వైఎస్ వివేకానంద రెడ్డి హత్యోదంతంపై సీబీఐ ఫైనల్ చార్జిషీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 259 మంది సాక్షుల అభిప్రాయాలను సేకరించింది. వివేకా హత్యకు రాజకీయ కారణాలు, కుటుంబ విభేదాలే కారణమని చెప్పింది. అయితే వివేకా హత్య కేసు దర్యాప్తులో సీబీఐ చాలా అంశాలను వదిలేసిందని ద వైర్ వెబ్‌సైట్ చెబుతోంది..వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు.. ఏపీలో సంచలనం రేపుతోంది..ఈ ఉదంతంపై అధికార ప్రతిపక్షాల మధ్య ఎన్నో ఆరోపణలు, ఎన్నో మాటల యుద్ధాలు జరిగాయి.. ఇలాంటి పరిస్థితుల్లో..సీబీఐ ఫైనల్ ఛార్జిషీట్ ఫైల్ చేసింది. అయితే అందులో చాలా అంశాలు మిస్సయ్యాయని..సంచలన కథనాన్ని ప్రచురించింది ద వైర్ వెబ్‌సైట్..2019 మార్చి 15 అర్ధరాత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు గురయ్యారు.. అప్పుడు ఏపీకి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు.. సాధారణ ఎన్నికలకు నెల ముందు వివేకా హత్య జరిగింది. టీడీపీ నేతలే వివేకాను చంపారని జగన్ ఆరోపించారు.. జగన్‌తో పాటు.. వివేకానంద కుటుంబ సభ్యులు..వివేకా హత్యపై సీబీఐ విచారణ జరగాలని పిటిషన్లు వేశారు.. అయితే అదే సమయంలో.. ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ..సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా జీవో జారీ చేశారు.. సీబీఐ దర్యాప్తు చేయాలని 2020 మార్చి 11న ఏపీ హైకోర్టు తీర్పు నిచ్చింది. కేసు నమోదుకు 120 రోజులు తీసుకున్న సీబీఐ.. 2021 అక్టోబర్‌లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది.2020.. ప్రభుత్వం మారింది. జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అదే సంవత్సరం మార్చి 11న ఏపీ హైకోర్టు వివేకా హత్యకేసును సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. అయితే కోర్టు తీర్పు తర్వాత.. కేసు నమోదుకు సీబీఐ 120 రోజులు తీసుకుంది. దర్యాప్తు షురూ చేసిన సీబీఐ 2021 అక్టోబర్లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది.. ఎర్ర గంగిరెడ్డి, యాదవ్, శ్రీ ఉమాశంకర్ దస్తగిరి పేర్లను అందులో నమోదు చేసింది. హత్యకేసులో పలు ఆధారాలను ఉదయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అవినాష్‌రెడ్డిలు చెరిపేశారని..హత్య, కుట్ర సహా పలు సెక్షన్లు పెట్టిన సీబీఐ.. దర్యాప్తును వైర్ వెబ్‌సైట్ అనేక ఎపిసోడ్‌లుగా వివరించింది. దర్యాప్తు పూర్తయ్యిందో లేదోనని వైర్ వెబ్‌సైట్ అనుమానం వ్యక్తం చేసింది.వివేకా హత్యకేసులో సీబీఐ ఛార్జిషీట్ల ప్రకారం దర్యాప్తు పూర్తయ్యిందో లేదో అనుమానమే అంటోంది వైర్. ఎందుకంటే వాటిలోని చాలా అంశాలకు సమాధానం దొరకాల్సి ఉందని చెబుతోంది..వివేకా హత్య జరిగిన 1558 రోజుల తర్వాత సిబిఐ ఫైనల్ రిపోర్ట్ ఇచ్చింది..ఫైనల్ ఛార్జిషీట్ పరిశీలిస్తే..ఎన్నో అంశాలను సీబీఐ వదిలేసినట్లు తెలుస్తోందని వైర్ వర్షన్..సీబీఐ ఛార్జిషీట్‌లోని 8వ పేజీలో 14వ పేరాలో.. హత్య కుట్ర వెనక ఉన్న ఉద్దేశాలపై వివరణ ఉంది..వైయస్ కుటుంబ చరిత్ర అందరికీ తెలిసిందే.. వైఎస్ వివేకా హత్య కడప పార్లమెంట్ సీటు కోసమేనని సీబీఐ ఫైనల్ చార్జిషీట్‌లో తేల్చేసింది. వివేకానంద రెడ్డి కడప ఎంపీ సీటును అవినాష్‌కు కాకుండా.. షర్మిలకు ఇప్పిస్తారేమోననే భయంతోనే వివేకాను హత్య చేశారని ఉంది. ఇంత పెద్ద సెన్సేషనల్ మర్డర్ కేసులో సీబీఐ తేల్చింది ఇదా అంటూ వైర్ వెబ్‌సైట్ కూలంకషంగా ఈ ఉదంతాన్ని స్కానింగ్ చేసి చెప్పింది.2019లో ఎన్నికల కోసం వివేకా యాక్టివ్ అయ్యారట. ఛార్జ్ షీట్ లో సీబీఐ చెప్పిన పొలిటికల్ ఫేస్‌లపై వైర్ ఫోకస్ చేసింది. కొన్ని కారణాల వల్ల ఫైనల్ ఛార్జిషీట్‌లో సీబీఐ వైఎస్ కుటుంబ మూలాలను ప్రస్తావించింది. ఛార్జిషీట్‌లోని 16,23 పేరాల ప్రకారం.. 2017లో ఎమ్మెల్సీగా ఓడిపోయిన వివేకా.. 2019 ఎలక్షన్ల కోసం యాక్టివ్ అయినట్లు ఉంది.. కానీ కడప ఎంపీ టికెట్‌ను అవినాష్ బదులు షర్మిలకు కానీ.. తనకు కానీ.. విజయమ్మకు కానీ ఇవ్వాలని వివేకా చెప్పారు.. వైయస్ అవినాష్ సమర్థుడు కాదంటూనే అవినాష్‌కు జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరారు..దీనిపై వైర్ వెబ్‌సైట్ ఏమంటోందంటే.. హత్యకు ముందు కొంతకాలం నుంచి వివేకా యాక్టివ్ పొలిటీషియన్ కాదు. హత్య జరిగిన సమయంలో..అంతకుముందు కొంత కాలం నుంచి వివేకా.. యాక్టివ్ పొలిటీషియన్ కాదని వైర్ అంటోంది. బట్ సీబీఐ మాత్రం వివేకా యాక్టివ్ పొలిటీషియన్ అని ఛార్జిషీట్‌లో చెప్పింది..2004 తర్వాత వివేకానంద రెడ్డి రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. హత్యకు 15 సంవత్సరాలు ముందు మాత్రమే వివేకా పాలిటిక్స్‌లో యాక్టివ్‌గా ఉన్నట్లు వైర్ చెబుతోంది. దీనికి వివేకా ఒక్కగానొక్క కుమార్తె సునీత ఇచ్చిన స్టేట్‌మెంట్లే ఆధారం. హత్య సమయానికే ..తన తండ్రి పాలిటిక్స్‌లో రిటైర్ అయినట్లు రెండుసార్లు సీబీఐకి స్టేట్‌మెంట్లు ఇచ్చారు సునీత.. 2011లో ఓడిపోయాక పాలిటిక్స్ నుంచి వివేకా రిటైర్డ్ హత్యకు ముందు 8 ఏళ్లపాటు పబ్లిక్ మీటింగ్ పెట్టని వివేకా.. విజయమ్మ చేతిలో ఓడిపోయాక వివేకాను పట్టించుకోని కాంగ్రెస్..2011లో విజయమ్మ చేతిలో ఓడిపోయాక..వివేక యాక్టివ్ పాలిటిక్స్ నుంచి రిటైర్ అయినట్లు సునీత స్టేట్‌మెంట్ ఇచ్చారు. 2019లో కడప ఎంపీ సీటు కోసం వివేకా సమర్థుడని చాలా మంది తనతో చెప్పినా..తన తండ్రి మాత్రం అప్పటికే క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నట్లు ఆమె స్టేట్‌మెంట్ ఇచ్చారట. హత్యకు ముందు..ఎనిమిదేళ్ల పాటు.. వివేకా ఎలాంటి పబ్లిక్ మీటింగ్ పెట్టలేదు.. 2011లో కాంగ్రెస్ నుంచి వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే తన ఆఫీసులో ప్రజలతో కలిశారు..ఆ తర్వాత విజయమ్మ చేతిలో ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ వివేకాను పట్టించుకోలేదు.2014 ఎన్నికల్లో అవినాష్ మెజారిటీ 1.90లక్షల ఓట్లు.2019లో మార్చి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. మార్చి 17నే అభ్యర్థుల వివరాలు ప్రకటించాల్సినప్పటికీ.. మృతి కారణంగా మార్చి 19 న అభ్యర్థుల లిస్టును ప్రకటించారు జగన్. ఎన్నికల తేదీల ప్రకటనకు ముందే.. అవినాష్ రెడ్డి ఎంపీగా ఉన్నారు. 2014 కడప ఎన్నికల్లో అవినాష్‌కు 1.90 లక్షల మెజారిటీ ఉంది. అలాంటప్పుడు అవినాష్ వీక్ కాండిడేట్ ఎలా అవుతాడని వైర్ ప్రశ్నిస్తోంది.అవినాష్ ఎన్నికల రికార్డు పరిశీలిస్తే.. ఆయన బలమైన అభ్యర్థి అని వైర్ వ్యాఖ్యానిస్తోంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లోను అవినాష్ రెడ్డి 3.80 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఫ్యాక్షనిస్టు, సీనియర్ రాజకీయ నేత ఆదినారాయణ రెడ్డిని సైం ఓడించారు. మొదట కాంగ్రెస్‌లో ఉన్న ఆదినారాయణ రెడ్డి.. టీడీపీలోకి వచ్చి.. ఆ తర్వాత బీజేపీలో చేరారు.కడప ఎంపీ అభ్యర్థి అవినాషేనన్న వివేకా సోదరి విమల. సునీత భర్త రాజశేఖర్ రెడ్డి సైతం అవినాష్ రెడ్డి ఎంపీ టికెట్ పై సీబీఐకి స్టేట్మెంట్ ఇచ్చారు. అవినాష్ రెడ్డి ఎంపీ అభ్యర్థి అంటూ మర్డర్ కి ముందు అవినాష్ కోసమే వివేకా ప్రచారం నిర్వహించినట్టు రాజశేఖర్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చారు. వివేకానంద రెడ్డి సోదరి విమల సైతం కడప ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డేనని చెప్పినట్టు వైర్ అంటోంది. కడప ఎంపీ అభ్యర్థి అవినాషేనని.. అవినాష్ కోసమే వివేకానంద రెడ్డి ప్రచారం నిర్వహించారని.. వివేకా సోదరి విమల వైర్‌తో చెప్పారట. అనవసరంగా అవినాస్‌ను ఇబ్బంది పెడుతున్నారని విమల వైర్‌తో అన్నారట. సొంత కుటుంబ సభ్యులే.. వివేకా యాక్టివ్ పాలిటిక్స్ నుంచి రిటైర్ అయ్యారని చెబుతోంటే.. సీబీఐ మాత్రం వివేకా యాక్టివ్ పొలిటీషియన్ అని చెబుతోంది. కుటుంబ సభ్యులు చెబుతున్న వాటిని సీబీఐ ఎందుకు పట్టించుకోవడం లేదని వైర్ అడుగుతోంది.వివేకా హత్య ఎపిసోడ్‌లో సీబీఐ చాలా అంశాలను విస్మరించిందని చెబుతున్న వైర్ ప్రతి అంశాన్ని ఫోకస్ చేసింది. ఛార్జిషీట్‌లో వైఎస్ కుటుంబం మూలాలను కూడా ప్రస్తావించింది సీబీఐ.. వైఎస్ ముత్తాత ఎవరు. అసలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి.. జేజమ్మ ఎవరు.. ఇవన్నీ ఛార్జ్‌షీట్‌లో వివరించింది.వివేకా హత్య జరిగిన రెండేళ్లకు.. షర్మిల..జగన్ నుంచి దూరమయ్యారు.. ఆ తర్వాత.. వైఎస్సార్ తెలంగాణ పార్టీ పెట్టిన షర్మిలతో విజయమ్మ కలిశారు. జగన్ షర్మిల మధ్య బేదాభిప్రాయాలు ఉండొచ్చు. కానీ షర్మిల తో వివేకానంద రెడ్డి కడప సీటు గురించి మాట్లాడారా లేదా అనే దానికి ఎలాంటి ఆధారం లేదు. రాజ్యసభ సీటు విషయంలో అన్నాచెల్లెలి మధ్య అభిప్రాయ బేధాలు ఉండొచ్చు. 2021 జులైలో హైదరాబాద్‌లో షర్మిల పార్టీని స్థాపించారు. అయితే..అన్నా చెల్లెలి మధ్య వివేకా ఏం చెప్పారన్నది ఎవరికీ తెలియదు. వివేకాకు కడప ఎంపీ టికెట్ పై ఎలాంటి అభిప్రాయాలున్నా..వాటిని జగన్ పట్టించుకోకపోయి ఉండొచ్చు.. ఏదేమైనా.. 2011 పరిణామాల తర్వాత.. వివేకానంద రెడ్డి ఆన్‌స్క్రీన్‌లో లేరని వైర్ ఒపీనియన్.అప్పట్లో కాంగ్రెస్‌తో నడిచిన వివేకా.. 2008లో అమెరికా నుంచి వచ్చిన నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి.. 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత ఆ స్థానం నుంచీ పోటీ చేసేందుకు..సోనియాగాంధీ..జగన్‌కు అవకాశం ఇవ్వలేదు.. అదే సమయంలో..వివేకా జగన్‌తో కాకుండా..కాంగ్రెస్‌నే సపోర్ట్ చేశారు..దీనికి బదులుగా వివేకాకు ఎమ్మెల్సీ తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి పదవి ఇచ్చారు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి. అప్పటికే కడప ఎంపీ పదవికి రాజీనామా చేశారు జగన్..కడప ఎంపీ సీటుతో పాటు పులివెందుల అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు..ఈ రెండు స్థానాలపై వివేకా అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి కన్నేశారు.. 2008లోనే అమెరికా నుంచి వచ్చేసిన రాజశేఖర్ రెడ్డి..ఈ రెండిట్లో ఒక స్థానం నుంచి పోటీ చేయాలని.. సోనియాగాంధీని కలవాలని..సునీతతో పాటు కుటుంబమంతా ఢిల్లీ వెళ్లారు. అయితే సోనియా గాంధీ అవకాశం ఇవ్వలేదు.. కానీ..పులివెందుల ఎమ్మెల్యే టిక్కెట్‌ను వివేకాకు ఇచ్చారు సోనియా.. అప్పటికే మంత్రిగా చేసిన వివేకా..వదిన విజయమ్మపై పోటీ చేశారు. వివేకాకు మద్దతుగా ఆయన కుమార్తె సునీత అల్లుడు రాజశేఖర్, మరో అల్లుడు శివప్రకాష్ మద్దతు తెలిపారు. అయితే వదిన చేతిలో ఓడిపోయిన వివేకాను ఆ తర్వాత కాంగ్రెస్ పక్కన పెట్టిందిసీబీఐ ఛార్జిషీట్‌లోని 16, 21 పేరాల ప్రకారం.. 2017 ఎమ్మెల్సీ ఎలక్షన్లో శివశంకర్ రెడ్డి పోటీ చేయాలనుకున్నాడు. కానీ జగన్.. వివేకాకు టికెట్ ఇవ్వడంతో భాస్కర్ రెడ్డి, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి కలిసి వివేకాను ఓడించారనేది సిబిఐ అభియోగం.

## లారీ, ట్రావెల్ బస్సు ఢీ..పలువురికి గాయాలు

నెల్లూరు నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాజుపాలెం టపా తోపు సెంటర్ వద్ద ఆగివున్న ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టింది. ఘటనలో వలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. అయితే ప్రాణాపాయం తప్పింది. హైదరాబాదు నుండి నెల్లూరు వెళుతున్న వేలుమూరీ కావేరీ ట్రావెల్స్ బస్సు జాతీయ రహదారిపై కొడవలూరు మండలం టపాతోపు మలుపు వద్ద ప్రయాణికులు ను దించుతున్న సమయంలో అదే మార్గం లో వస్తున్న లారీ బస్సు వెనుక వైపున ఢీ కొట్టడతో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి,ప్రమాద సమయంలో బస్సు లో పనెండు మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి...

## పలు వ్యాధులపై అవగాహన కార్యక్రమము

### చెన్నకేశవ స్వామి గుడికి పెడస్టల్ ఫ్యాన్ వితరణ రోటరీ క్లబ్

నంద్యాల రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవన్ లో క్యాన్సర్, కంటి మరియు ఏముకలు, కీళ్ళకు సంబంధించిన అవగాహన కార్యక్రమం డాక్టర్ జె వికాస్ ఆర్థోపెడిషియన్, డాక్టర్ సాయి ప్రణీత్ ఆంకాలజీ సర్జన్, డాక్టర్ కృష్ణ సాహితీ నిర్వహించారని నంద్యాల రోటరీ క్లబ్ అధ్యక్షుడు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆంకాలజీ డాక్టర్ సాయి ప్రణీత్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ అనగా గురువారం ఉదయానంద హాస్పిటల్లో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ కృష్ణ సాహితీ మాట్లాడుతూ కంటికి సంబంధించిన ఏదైనా వ్యాధులు వస్తే నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే సంప్రదించి తగు సూచనలు పాటించాలని తెలిపారు, ఆర్థోపెడిషియన్ డాక్టర్ జె.వికాస్ మాట్లాడుతూ ప్రతి శనివారము రోటరీ క్లబ్ సభ్యులకు, జర్నలిస్టులకు, వారి బంధువులకు, మరియు పేదవారికి ఉచిత ఓ.పి ద్వారా వైద్య సదుపాయాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా ఆలయాలు, విద్య, వైద్యానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ పి.డి.జి శ్రీరామ మూర్తి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా మున్ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కోటపాడు గ్రామము చెన్నకేశవ స్వామి గుడికి పెడస్టల్ ఫ్యాన్ ను కండే హరినాథ్, కామిని బాలకృష్ణ వితరణ చేసారు. ఐఐటి లో సీట్ సాధించిన ఎల్ కె తండా గ్రామానికి చెందిన విద్యార్థి లోక నాయక్ ను రోటరీ క్లబ్ సభ్యులు సన్మానించడం జరిగింది. కండే హరినాథ్, కామిని బాలకృష్ణ లను పి.డి.జి రామలింగారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో తండ్రీకొడుకులు ఆత్మహత్య

అనంతపురం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం గంజికుంట పొలాల్లో తండ్రి , కొడుకులు ఆత్మహత్య చేసుకున్నారు. మృతులు బెళుగుప్ప కు చెందిన రామమూర్తి (66), సాయి కుమార్(40) గా గుర్తించారు. నగల వ్యాపారంలో నష్టం రావడంతో అప్పుల బాధ భరించలేక క్రిమిసంహారక గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రాజెక్టులకు జలకళ



విజయవాడ, జూలై 24, ఎడతెరిపి లేని వానలతో ఉక్కిరిబిక్కిరౌతున్నాయి తెలుగు రాష్ట్రాలు. ఎగువన కురుస్తున్న కుండపోత కారణంగా గోదావరి నదిపై ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద పోటెత్తింది. పూర్తిస్థాయి నీటిమట్టానికి పది అడుగుల దిగువకు చేరుకుంది వరద. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టులోనూ ఇదే జలదృశ్యం రిపీటైంది. నిర్మల్ జిల్లాలోని స్వర్ణ ప్రాజెక్టులో గరిష్టస్థాయికి చేరుకుంది నీటిమట్టం. కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 14 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువ ప్రాజెక్టుల నుంచి వస్తున్న వరదలతో గోదావరి ఉధృతి పెరుగుతోంది. రెండు రోజులుగా హెచ్చుతగ్గులతో దోబూచులాడుతోంది గోదారి నీటిమట్టం. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ప్రస్తుతం నిలకడగా ఉంది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. కరకట్ట వద్ద స్నానఘట్టాలు మునిగిపోయాయి. మళ్ళీ వరద పెరిగే ప్రమాదం ఉందని, లోతట్టు ప్రాంతాల్ని అప్రమత్తం చేశారు అధికారులు.తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 27 గేట్లు ఎత్తివేసి 27 వేల 541 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 74 మీటర్లైతే? ప్రస్తుత నీటిమట్టం 72.50 మీటర్లు. అటు? అదుపు తప్పి పొంగి ప్రవహిస్తోంది పెన్‌గంగ. హైవేను ముంచెత్తి.. సరిహద్దు గ్రామాల్ని రౌండప్ చేసింది.ఏపీలో గోదారి జిల్లాలపైనా పగబట్టింది వరద. రాజమండ్రిలో ఉగ్రరూపం దాల్చింది గోదావరి. గంటగంటకూ పెరుగుతున్న నీటి ఉధృతి పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రాచలం నుంచి ఇన్‌ఫ్లో పెరగడంతో ధవళేశ్వరం వద్ద నీటిమట్టం పెరుగుతోంది. నది పరివాహక ప్రాంతాల్ని ఖాళీ చేయించారు. రాజమండ్రిలోని స్నాన ఘట్టాల గేట్లు మూసివేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. వైనతేయ, వశిష్ట, గౌతమి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కాజ్‌వేలపైకి వరద నీరు చేరి లంక భూములు కోతకు గురవుతున్నాయి. నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలో వరద నీటితో చిక్కుకున్నాయి లంక గ్రామాలు. వరద పోటుకు పంటలన్నీ నీట మునిగాయి. అరటి, కూరగాయల పంట భూములన్నీ నదిని తలపిస్తున్నాయి. లబోదిబోమంటున్నాడు రైతన్న.రాజమండ్రి రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై నిషేధాజ్ఞలు విధించారు. గామన్ బ్రిడ్జిపై నుంచి భారీ వాహనాలను దారిమళ్లించారు. తెలంగాణలో మరో మూడు రోజులు భారీ వర్షాలు తప్పేలా లేవు. 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయంటోంది ఐఎమ్‌డీ. ఏపీకి మరో వారంపాటు భారీ వర్ష సూచన ఉంది. ఉత్తర కోస్తాలో అతిభారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది వాతావరణశాఖ. దీంతో ప్రాజెక్టుల్లో నీటిమట్టాలపై నిఘా పెట్టింది ఇరిగేషన్ యంత్రాంగం.

# పార్టీ ఎదుగుదలపై ఫోకస్

విజయవాడ, జూలై 24,భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి జిల్లాల బాట పడుతున్నారు.రాష్ట్ర అధ్యక్షురాలిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పురందేశ్వరి పదిరోజుల పాటు పూర్తి స్థాయిలో పార్టీపై కసరత్తు చేశారు.రాష్ట్రంలో పార్టీ పరిస్థితి, ఇతర పార్టీల బలాబలాలు అన్నీ బేరీజు వేసుకున్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న సహాయాన్ని,పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు. జిల్లా నాయకత్వం, అనుబంధ విభాగాలపై విస్తృత సమీక్షలు నిర్వహించనున్నారు.ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు పురందేశ్వరి. ఈ నెల 23 నుంచి 30 వరకూ నాలుగు జోన్లతో పాటు విజయవాడలో కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నెల 23న రాయలసీమ లో ఉమ్మడి నాలుగు జిల్లాల నేతలతో సమావేశం కానున్నారు 25న కోస్తా జోన్ సమావేశం గుంటూరులో జరగనుంది. ఈ నెల 26న రాజమండ్రి లో జరిగే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల సమావేశంలో పురందేశ్వరి పాల్గొంటారు. 27న ఉత్తరాంధ్ర జోనల్ సమావేశం విశాఖలో జరగనుంది ఈ నెల 28న గాజువాక నియోజకవర్గం బూత్ ప్రెసిడెంట్ లతో పురంధేశ్వరి సమావేశం కానున్నారు ఈ నెల 25 న,30 వ తేదీల్లో విజయవాడలో అనుబంధ విభాగాలు,మోర్చాల నాయకులతో పురంధేశ్వరి భేటీ కానున్నారు.ఈ సమావేశాల్లో జిల్లాల నేతలకు పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేయనున్నారు. జిల్లాలవారీగా పార్టీ పరిస్థితి, స్థానికంగా బలాబలాలు పై నేతలతో చర్చించి పలు సూచనలు చేయనున్నారుఇకపై సొంతబలంపైనే ఆధారపడి రాజకీయం చేస్తామని ఇప్పటికే పురంధేశ్వరి ప్రకటించారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో పార్టీ పరిస్థితి అంత మెరుగ్గా లేదు. ప్రభుత్వంపై అప్పుడప్పుడూ ఉద్యమాలు చేసినా..పెద్దగా బల పడింది లేదు. దీంతో ఈ పరిస్థితి మార్చాలని పురంధేశ్వరి నిర్ణయించారు. జిల్లాల వారీగా పార్టీ బలం పుంజుకునే అవకాశాలు ఉన్నప్పటికీ నాయకత్వ లోపం ఉందని గమనించారు. దీంతో జిల్లాల పర్యటనలో కీలక నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెలాఖరు వరకూ జిల్లాల పర్యటనలు పూర్తి చేసి ఆగస్ట్ నుంచి కేడర్‌ను పూర్తిగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఏపీ బీజేపీ చీఫ్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# రాజమండ్రి బ్రిడ్జిపై ఆంక్షలు

రాజమండ్రి, జూలై 24, : రాజమండ్రి – కొవ్వూరు రోడ్ కం రైల్ వంతెనపై ఆంక్షలు విధించారు. రోడ్డు కమ్ రైల్వే బ్రిడ్జి మీదకు లారీలు, బస్సులు నిషేధించారు. కేవలం టూ వీలర్లు, కార్లు మినహా భారీ వాహనాలు బ్రిడ్జి పైకి నిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నాయి. రాజమహేంద్రవరం కొవ్వూరును అనుసంధానం చేస్తూ అందుబాటులో ఉన్న రోడ్ కం రైల్ వంతెన పై లారీలు, బస్సులను నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ డా కె మాధవీలత తెలిపారు. రోడ్ కం రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన తరువాత 1974 నుంచి వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. ఆ సమయంలో ఈ బ్రిడ్జి జీవిత కాలం 65 ఏళ్లుగా నిర్ణయించారు. ఈ క్రమంలో రోడ్ కం రైల్వే బ్రిడ్జి అందుబాటులోకి వచ్చి 49 సంవత్సరాలు పూర్తి కానుంది.రోజురోజుకు విపరీతమైన ట్రాఫిక్ పెరుగుతోంది. ఈ వంతెనపై భారీ లోడుతో వెళ్లే వాహనాలు నడపడం వల్ల, డెక్ జాయింట్‌లపై ఉన్న ప్రాంతాల్లో దెబ్బతింటున్న దృష్ట్యా , ట్రాఫిక్ రద్దీతో పాటు వంతెన యొక్క భద్రత దృష్ట్యా భారీ వాహనాలను బ్రిడ్జి మీదకు నిషేధించారు. ఆర్ అండ్ బి అధికారులు చేసిన సూచనలు మేరకు లారీ లు, బస్సులు లకు ఈ వంతెన మార్గం ద్వారా తిరగటాన్ని నిషేధిస్తూ కలెక్టర్ మాధవీలత ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వంతెన మనుగడ, మరిన్ని సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధానంలో భాగంగా టూ వీలర్స్, మూడు చక్రాల వాహనాలు, కార్లు తిరిగేందుకు ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం జరుగుతుందని మాధవీలత పేర్కొన్నారు. ఈ వంతెన మీదుగా 10.2 టన్నుల బరువు మించి ఉన్న వాహనాలు తిరిగితే వంతెన దెబ్బ తినే అవకాశం ఉందని 2007, 2011 లో నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చినట్లు గుర్తుచేశారు. బ్రిడ్జి సేఫ్టీ, ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలు తమకు సహకరించాలని కోరారు. అనుమతించిన వాహనాలు వంతెన మీద తిరిగేలా మధ్యలో పోల్స్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. తుర్పు గోదావరి జిల్లా కి చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా రవాణా అధికారి, జిల్లా ప్రజా రవాణా అధికారి (ఆర్టీసీ) వారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొవ్వూరు – రాజమహేంద్రవరం మీదుగా ప్రయాణం చేసే భారీ వాహన దారులు, బస్సులు జాతీయ రహదారి మీద ఉన్న నాలుగు లైనుల వంతెన గామన్ బ్రిడ్జి (4వ వంతెన ) మీదుగా రాకపోకలు సాగించవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# చెరువును తలపిస్తున్న గుడివాడ ఆర్టీసీ బస్టాండ్

గుడివాడ గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ వర్షపు నీటితో చెరువును తలపిస్తోంది. వివరాల్లోనికి వెళితే ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఆర్టీసీ బస్టాండ్ చెరువులా మారిపోయింది. దీంతో ప్రయాణికులు బస్టాండ్ లోనికి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నూజివీడు, ఏలూరు వెళ్లే ప్రయాణికులు వేచి ఉండే ప్లాట్ఫారం బస్టాండ్ గేటు పక్కనే ఉండగా, విజయవాడ, మచిలీపట్నం, కైకలూరు వెళ్లే ప్రయాణికులు ప్లాట్ఫారం మీదకు వెళ్లాలంటే నీటిలో నుండి నడుచుకుంటూ వెళ్ళవలసి వస్తుంది. దీంతో ప్రయాణికులు బస్టాండ్ లోకి వెళ్లలేక రోడ్డుపైన వేచి ఉండటం కనిపించింది. దశాబ్ద కాలంగా బస్టాండ్ వర్షాకాలం నీట మునగటం సర్వసాధారణం అయిపోయింది. ఇటీవలే బస్టాండ్ లోపల నూతన గ్యారేజీ నిర్మాణం చేపట్టగా త్వరలో బస్టాండ్ ను కూడా నూతన నిర్మాణం జరపనున్నట్లు గతంలో డిపో మేనేజర్ రాజేష్ తెలిపారు. ఏదేమైనా వర్షాకాలం ప్రయాణికులు బస్టాండ్ లోకి వెళ్లడానికి తీవ ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

# నరేంద్రమోడీ పాలనలో మహిళలకు రక్షణ లేదు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం సుధాకర్ బాబు.



కర్నూలు జూలై 24 విభారె న్యూస్. ప్రధాని మోడీ పరిపాలనలో దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు విమర్శించారు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్లో కొండ ప్రాంతాలలో నివసించే జాతి కుకీ తెగకు చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి అడ్డుకోబోయిన తండ్రిని సోదరుని చంపి ఇద్దరు మహిళలను నగ్నంగా వీధుల వెంట నడిపించి పొలాలలోనికి తీసుకొని వెళ్లి సామూహిక అత్యాచారం చేసిన మణిపూర్ లో జరుగుతున్న నరమేధం, హింస, అత్యాచారాలు మహిళలను వివస్త్రలను చేయటం సుమారు 20 చర్చిలను కాల్చడం క్రైస్తవులను హత్యలు చేయడం అనేది రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో ఒక పథకం ప్రకారం కొండ ప్రాంతాల్లో నివసించే మైనారిటీ క్రైస్తవ జాతి కుకీ తెగ మీద బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దమనకాండ అని సుధాకర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. బాహ్య ప్రపంచానికి తెలియకుండా బీజేపీ ప్రభుత్వం గడిచిన 74 రోజులనుండి రాజకీయ లబ్ది కోసం మైనార్టీల మీద చేస్తున్న బీజేపీ ప్రభుత్వ హత్యలని పేర్కొన్నారు. 35 లక్షలు ప్రజలు వున్న అతి చిన్న రాష్ట్రంలో 74 రోజుల నుండి మారణకాండ జరుగుతుంటే శాంతి భద్రతలు అదుపు చేయలేని బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 140 కోట్ల జనాభా వున్న దేశ శాంతిభద్రతలు ఎలా కాపాడగలదో దేశ ప్రజలు అర్ధం చేసుకోవాలని కోరారు. పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు పూర్తి చర్చకు పట్టుబడితే అరగంట చర్చకు మాత్రమే అనుమతి ఇస్తామనడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని దీనిమీద కాంగ్రెస్ దేశ వ్యాప్త ఉద్యమం చేస్తుందని,బీజేపీ ప్రభుత్వం, నాయకులు సిగ్గు పడాలని మణిపూర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.

## స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతున్న కార్మికులు



పెద్దకడబూరు జూలై24: ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలంలోని నౌలేకల్ లో సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు నిత్యం స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి రోజూ తెల్లవారుజామునే చెత్త బండ్లతో ఇళ్లలోని చెత్తను సేకరించి ఊరి బయటకు తీసుకెళ్లి పారబోస్తున్నారు. అలాగే డ్రైనేజీలలో పూడిక తీసి ఊరి బయటకు తీసుకెళుతున్నారు. స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సోమవారం తెలిపారు.

## పెద్దకడబూరులో స్పందన కార్యక్రమం

పెద్దకడబూరు జూలై 24: ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఓ వరప్రసాద్, ఎంఈఓ సువర్ణల సునియం, ఈఓఆర్డీ జనార్ధన్, ఏఈలు మల్లయ్య, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. స్పందనలో జిల్లా కలెక్టర్ సృజన వివిధ శాఖలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.



# స్పందనలో వచ్చిన 102 ఫిర్యాదులకు విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.





కర్నూలు జూలై 24 విభారె న్యూస్. స్పందన కార్యక్రమానికి 102 ఫిర్యాదులు.స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1)

**- జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్.**

కొడుకు, కోడలు మాకు ఉన్న ఇంటిని వారి పేరు మీద రాసి ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, కల్లూరు ఎస్టేట్ కు చెందిన తిరుపతయ్య ఫిర్యాదు చేశారు. 2) భారత్ వై ఫై డిస్ట్రిబ్యూటర్ కనెక్షన్ ఇస్తామని చెప్పి కర్నూలు కు చెందిన వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశాడని జూపాడు బంగ్లా గ్రామానికి చెందిన సాబెరా బీ ఫిర్యాదు చేశారు. 3) బార్బర్ షాపుకు షేవింగ్ ట్రిమ్మర్లు ఇస్తామని డబ్బులు తీసుకొని బెంగళూరు కు చెందిన మయూర్ మార్కెటింగ్ యజమాని భరత్ షోలంకి మోసం చేశాడని కర్నూలు, వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన శివ కుమార్ ఫిర్యాదు చేశారు. 4) అర ఏకరా పొలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించుకున్నారని న్యాయం చేయాలని మద్దికెర మండలం,హంప గ్రామానికి చెందిన హరిత ఫిర్యాదు చేశారు. 5) ఆన్ లైన్ లో ముంబాయికి చెందిన వ్యక్తి కే ఏ 3 మైనింగ్ మిషన్ ఇస్తామని ఆఫర్ ఉందని, ఆదాయం వస్తుందని రూ. 5 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు కు చెందిన ఇలియాజ్ ఫిర్యాదు చేశారు.6) మా పొలాన్ని ఇద్దరు వ్యక్తులు లీజు కు తీసుకున్నారు.కాని తర్వాత అమ్మినట్లు, రిజిస్టర్ చేయించుకుని మోసం చేశారని మామిదలపాడు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ చౌదరి ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

## ఆర్ డి ఎస్ నిర్మాణంలో ప్రభుత్వం విఫలం



ఎమ్మిగనూరు టౌన్ జూలై 24 విభారె న్యూస్:-దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న రాజోలి బండ డైవర్షన్ స్కీం పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, పట్టణ కార్యదర్శి రంగన్న, మండల కార్యదర్శి చిన్నన్నలు విమర్శించారు.ఆర్డీఎస్ కాలువ నిర్మాణం పూర్తయితే మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో సుమారు 40 వేల ఎకరాల కు సాగునీరు అందుతుందన్నారు.గత ప్రభుత్వ హాయంలో ఆర్డీఎస్ నిర్మాణానికి రూ1985.42 కోట్ల నిధులు కేటాయించిందని,నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ సుమారు రూ13 కోట్లు పనులు పూర్తి చేసిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ఆగిపోయాయ నారు వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పనులు ప్రారంభించి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.ఎమ్మిగనూరు ప్రాంతంలో సుమారు 25 వేల చేనేత కుటుంబాలు ఉన్నాయని వారికి నైపుణ్యం పెంపొందించేందుకు టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్లోఉన్న మంత్రాలయం కర్నూలు రైల్వే లైన్ ను, పార్లమెంటులో ఆమోదం పొందేలా కృషి చేయాలని అన్నారు.ఆర్డీఎస్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో వలసలు నివారించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీముల్లా, రైతు కూలి సంఘం నాయకులు జబ్బర్, దాదావలి సి ఐ టి యు తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, బజారి, విజయేంద్ర, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరు గ్రామ నాయి బ్రాహ్మణుల భూ సమస్యలు పరిష్కారం చేయాలి



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 24 విభారె న్యూస్ :- ఆలమూరు గ్రామం నాయి బ్రాహ్మణ భూ సమస్యపై న్యాయం చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ సిపిఐ తాలూకా సమితి ఆధ్వర్యంలో వందలాది మంది స్థానిక మార్కెట్ యార్డ్ నుండి డిఎస్పీ కార్యాలయం వరకు ప్రదర్శనగా నినాదాలు చేస్తూ డీఎస్పీ కార్యాలయంలో వంటవార్పు నిర్వహించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు లు మాట్లాడుతూ రుద్రవరం మండలం

**డి.ఎస్.పి కార్యాలయం వద్ద ధర్నా**

ఆలమూరు గ్రామంలో నాయి బ్రాహ్మణులు తమకు ఓట్లు వేయలేదని పంట పొలాలను 3సంవత్సరాలనుండి పంట వేయనియకుండా చేస్తున్న అగ్రవర్ణాల దౌర్జన్యం నశించాలని, నాయి బ్రాహ్మణు లైన దస్తగిరి. ఓబులేసు వారి పొలాలకు రానీకుండా అడ్డుపడుతూ వేదిస్తున్న ఆలమూరు గ్రామ అగ్రవర్ణాల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆలమూరు గ్రామంలో అగ్రవర్ణాల దౌర్జన్యం ఆపాలని, నాయి బ్రాహ్మణులకు ప్రాణారక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆలమూరు గ్రామంలోని సర్వేనెంబర్ 269లో మంగలి దస్తగిరికి చెందిన పొలంలోకి రాస్తా వెళ్లేందుకు దారి గత 50 సంవత్సరాలుగా దారి ఉండేది కానీ అదే పొలానికి పైన ఉన్నటువంటి ఇమామ్ ఖాసిం కూడా పది సంవత్సరాల క్రితం వరకు వెళ్లేవారు పక్కన ఉన్నటువంటి పొలాన్ని కొన్న ఇమామ్ కాసిం తన పొలంలోకి వెళ్లేందుకు పక్క సర్వే నెంబర్లు రాస్తా ఏర్పాటు చేసుకొని మధ్యన ఉన్న మంగలి దస్తగిరిని గత మూడు సంవత్సరాలుగా పంట వేసుకొని వ్యకుండా ఇబ్బందులు పెడుతూ పొలంలోకి వెళ్ళనివ్వకుండా గ్రామానికి సంబంధించిన నాయకుల ద్వారా బెదిరింపులకు గురి చేస్తూ ఉన్నాడన్నారు. కచ్చితంగా ఒక పొ లం నుంచి ఇంకొక పొలం మీదికి వెళ్లేందుకు రాస్తా కంపల్సరిగా ఉంటుంది ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలిసిన,రాజకీయ ఒత్తిళ్లు గ్రామా నాయకుల బెదిరింపులకు భయపడి రెవిన్యూ వారు సహకరించడం లేదన్నారు.ఆళ్లగడ్డ నియోజవర్గంలో అనేక గ్రామాలలో ఎస్సీ ఎస్టీ బీసీలపై అగ్రవర్ణాలు అనేక అంశాల పైన వేధిస్తున్నారని వీటి పైన పోలీస్ అధికారులు చొరవ చూపడంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమని వెంటనే ఆలమూరు గ్రామ నాయి బ్రాహ్మణలకు న్యాయం జరగకపోతే సిపిఐ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసేందుకు సంసిద్ధంగా ఉంటామని పై నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, ధనుంజయుడు, ఆళ్లగడ్డ సిపిఐ కార్యదర్శి భాస్కర్, రుద్రవరం మండల కార్యదర్శి నరసింహులు, రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ సోమన్న, ఏఐటియుసి జిల్లా నాయకులు డి.శ్రీనివాసులు, సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరి,సిపిఐ నంద్యాల పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, సిపిఐ నాయకులు మధు, లింగయ్య,వెంకటేశ్వర్లు, ఆలమూరు గ్రామ భూ సమస్య బాధితులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మణిపూర్ సీఎంను భర్తరఫ్ చేయాలి




కర్నూలు, జులై 24విభారె న్యూస్ : మణిపూర్ అల్లర్లకు నైతిక బాధ్యత వహిస్తూ మణిపూర్ సీఎం ఎన్ బీరన్ సింగ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గాయత్రి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మునిస్వామిల అధ్యక్షత వహించారు ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం తగలబడతా ఉంటే మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ , కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించడమే కాకుండా అత్యాచారం చేసిన దుర్మార్గులను సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మొట్టికాయలేసేంతవరకు పట్టించుకోకపోవడం చూస్తూ ఉంటే బిజెపి ప్రభుత్వమే అల్లర్లకు ఊతమిచ్చే విధంగా ఉందని వారి విమర్శించారు గిరిజన మహిళను రాష్ట్రపతిని చేశామని గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకులు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగిస్తావుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం శాఖ మంత్రి అమిత్ షాలు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు భారతదేశాన్ని భారతమాతగా అభివర్ణించి పూజించేటటువంటి నాయకులు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలకు ఈ విధంగా జరుగుతా ఉంటే బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉ

**మణిపూర్ అల్లర్లపై ప్రధానమంత్రి, రాష్ట్రపతి స్పందించాలి**

ందో అర్థమవుతుందని వారు విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్ రాష్ట్రంలోని అల్లర్లను అదుపు చేయలేని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తల చేసి మహిళలను నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం కంటితోడుపు చర్యలు చేపట్టి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే విద్యార్థి యువజన సంఘాలుగా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ నగర అధ్యక్షులు చంటి నగరనాయకులు శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కాశి , శివ,రాంబాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలంలో 26 నుండి 28 వరకు ఉచిత వైద్య శిబిరం

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 24 విభారె న్యూస్ :- ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల క్షేత్రంలో ఈనెల 26 నుండి 28వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహోబిలం 46వ పీఠాధిపతి స్వామి ఆశీస్సులతో సేలం తమిళనాడుకు చెందిన శ్రీ భక్త వర ప్రసాద ఆంజనేయ స్వామి ఆశ్రమం వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దిగువ అహోబిలం లోని టీటీడీ కళ్యాణ మండపంలో వైద్య శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. అహోబిలం, ఆళ్లగడ్డ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కాచింతల క్షేత్రంలో వరుణ యాగం

ఆళ్ళగడ్డ ప్రతినిధి జులై 24 విభారె న్యూస్ :- స్థానిక కాచింతల క్షేత్రం సమీపంలో సోమవారం వరుణ యాగం జరిగింది. ఎరువుల దుకాణాలు, క్రిమి సంహారక మందులు, విత్తన దుకాణదారులు, రైతులు సమిష్టిగా ఈ వరుణ యాగాన్ని నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురవాలని, రాష్ట్రం పాడిపంటలతో కలకలలాడాలని మనస్ఫూర్తిగా వరుణ దేవుని కోరుతూ ఈ యాగం నిర్వహించడం జరిగిందని మహాలక్ష్మి ఫర్టిలైజర్స్ అధినేత రంగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ యాగంను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో రైతులు తరలి రావడం జరిగింది.వర్షం కోసం కాలభైరవునికి బోనాలు: మండలంలోని చిన్న కందుకూరు సమీపంలో ఉన్న కాలభైరవ క్షేత్రంలో సోమవారం బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కాలభైరవునికి బోనాలు సమర్పించారు. 14 సంవత్సరాలకు ఒకసారి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని కాలభైరవ స్వామి అర్చకులు సేకరయ్య, శివరామయ్య, ఈశ్వరయ్యలు తెలిపారు. వర్షాలు సకాలంలో కురవాలని మహిళలు భక్తిశ్రద్ధలతో కాలభైరవునికి బోనాలు సమర్పించడం జరిగిందని వారు తెలిపారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190